శివారు కాలనీల్లో సమస్యలు పరిష్కరిస్తా

● ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వినాయక్‌నగర్ కాలనీ సమస్యలను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి వివరిస్తున్న కాలనీ ప్రధానకార్యదర్శి జెట్టా మహేశ్వర్, చిత్రంలో జోనల్ కమిషనర్ హేమంత కేశవ్‌పాటిల్, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి

మన్సూరాబాద్, అక్టోబర్ 21: శివారు ప్రాంత కాలనీల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరింపజేసి ప్రజలకు పూర్తిస్తాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధి బొమ్మలగుడి, లక్ష్మీభవానీకాలనీ, సిరిహిల్స్‌కాలనీ, వినాయక్‌నగర్, పవనగిరికాలనీ, రాజరాజేశ్వరికాలనీ, వీరన్నగుట్ట కాలనీల్లో సోమవారం ఉదయం జోనల్ కమిషనర్ హేమంత కేశవ్‌పాటిల్, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ నిర్వహించి సదరు ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బొమ్మలగుడి నుంచి జాతీయ రహదారి వరకు రోడ్డు కుచించుకుపోయిందని తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న విద్యుత్ స్తంభాలను ఒకవైపునకు మార్చడంతో పాటు ఫుట్‌పాత్ ఆక్రమణలను వెంటనే తొలగించి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లక్ష్మీభవానీకాలనీ, సిరిహిల్స్‌కాలనీ, వినాయక్‌నగర్, పవనగిరికాలనీ, రాజరాజేశ్వరికాలనీ, వీరన్నగుట్టలో నెలకొన్న రోడ్లు, యూజీడీ సమస్యలను పరిష్కరింపజేస్తానన్నారు. జోనల్ కమిషనర్ హేమంత కేశవ్‌పాటిల్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. రహదారి వెడల్పు కోసం వెంటనే ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, బీఆర్ఎస్ మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, మాజీ అధ్యక్షుడు పోచబోయిన జగదీశ్‌యాదవ్, వినాయక్‌నగర్ కాలనీ ప్రధానకార్యదర్శి జెట్టా మహేశ్వర్, అనిల్‌కుమార్, చంద్రారెడ్డి, అధికారులు శ్రీనివాసరావు, పుణ్యానాయక్, రంజిత్, ఆశాలత, కృష్ణకుమారి, నీలిమ, అన్నపూర్ణ, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాలపై దాడులు.. న్యాయవాదుల నిరసన

రంగారెడ్డి జిల్లా కోర్టులు, అక్టోబర్ 21 (నమస్తే తెలంగాణ): హిందూ దేవాలయాలపై మతోన్మాదుల దాడులను నిరసిస్తూ రంగారెడ్డి జిల్లా కోర్టుల ముందు హిందూ న్యాయవాదుల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పీఠం ప్రదీప్‌కుమార్, నర్సింగోజ్ నరేశ్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించి ఆందోళన చేపట్టారు. దేవాలయాల్లో దేవతామూర్తుల విగ్రహాలను ధ్వంసం చేస్తుంటే కాపాడాల్సిన ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని ఆరోపించారు. దేవాలయాల పరిరక్షణకు నిరసన తెలుపుతున్న భక్తులపై లాఠీచార్జ్ చేయడం దారుణమన్నారు. నిరసనలో న్యాయవాద సొసైటీ అధ్యక్షుడు శ్రీనాథ్, హిందూ న్యాయవాద సంఘ నాయకులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో 8 దరఖాస్తులు

ఎల్బీనగర్, అక్టోబర్ 21: ప్రజావాణిలో భాగంగా హయత్‌నగర్ సర్కిల్ పరిధిలో 8 దరఖాస్తులు వచ్చాయి. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా హయత్‌నగర్ సర్కిల్ పరిధిలో టౌన్‌ప్లానింగ్ విభాగం నుంచి 2, ఇంజినీరింగ్ విభాగం నుంచి 4, ప్రాపర్టీ టాక్స్ 1, వెటర్నరీ విభాగం నుంచి 1 దరఖాస్తులను ఉప కమిషనర్ తిప్పర్తి యాదయ్య స్వీకరించారు.

గీత కార్మికులకు రక్షణ కవచాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

గీత కార్మికుల సంక్షేమానికి పెద్దపీటవేసిన గత ప్రభుత్వం

● ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

ఆర్కేపురం, అక్టోబర్ 21: గీత కార్మికుల సంక్షేమానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గీత కార్మికులకు రక్షణ కవచాన్ని ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో గీత కార్మికులను కంటికి రెప్పలాగా కాపాడుకున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని పేర్కొన్నారు. అన్ని రంగాలను ఏకతాటిపై నడిపించిన ఘనత కేసీఆర్‌దే నన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి రంగంలో వైఫల్యం చెందిందన్నారు. సీఎం, మంత్రులు పరిపాలనను గాలికి వదిలేసి చోద్యం చూస్తున్నారని విమర్శించారు. కార్మికుల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.

31న మన్సూరాబాద్‌లో సదర్ సమ్మేళనం

చింతలకుంటలోని ఈశ్వరమ్మ కాంప్లెక్స్‌లో మాట్లాడుతున్న పోచబోయిన గణేశ్‌యాదవ్

మన్సూరాబాద్, అక్టోబర్ 21: అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఈనెల 31న నిర్వహించనున్న సదర్ సమ్మేళనంకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకుడు పోచబోయిన గణేశ్‌యాదవ్ తెలిపారు. మన్సూరాబాద్ చింతలకుంటలోని ఈశ్వరమ్మ కాంప్లెక్స్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మన్సూరాబాద్ చౌరస్తాలో సదర్ సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. సదర్ సమ్మేళనాన్ని పురస్కరించుకుని దున్నపోతులను అందంగా అలంకరించి కాలనీల పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించనున్నామన్నారు. సదర్ సమ్మేళనంలో దున్నపోతుల విన్యాసాలు ప్రధాన ఆకర్షణగా నిలువనున్నాయని తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్‌తో పాటు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ మాజీ చైర్‌పర్సన్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, సంఘం ప్రతినిధులు కె.జగదీశ్‌యాదవ్, పోచబోయిన కృష్ణయాదవ్, ఎం.శ్రీనివాస్‌యాదవ్, పి.శ్రీకాంత్‌యాదవ్, కె.రవియాదవ్, కె.చిట్టియాదవ్, బి.యాదయ్యయాదవ్, కె.నాగేశ్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను సన్మార్గంలో నడిపించే బాధ్యత గ్రాండ్ పేరెంట్స్‌దే

మన్సూరాబాద్, అక్టోబర్ 21: చిన్నారులను సన్మార్గంలో నడిపించడంలో గ్రాండ్ పేరెంట్స్ పాత్ర కీలకమైందని బచ్‌పన్ స్కూల్ రీజినల్ డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి రాగాల ఎన్‌క్లేవ్‌లోని బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ స్కూల్లో సోమవారం నిర్వహించిన గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై రీజినల్ అకాడమిక్ డైరెక్టర్ కె.రూపా రెడ్డి, ప్రిన్సిపాల్, రీజినల్ అకాడమిక్ కోఆర్డినేటర్ సునీత శ్రీనివాస్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రాండ్ పేరెంట్స్‌తో చిన్నారులకు ఎక్కువగా చనువు ఉంటుందని పెద్దలు చెప్పే మాటలను శ్రద్ధగా వింటారని తెలిపారు. సమాజంలోని మంచి చెడు అంశాలపై చిన్నారులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత గ్రాండ్ పేరెంట్స్‌పై ఉందన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన గ్రాండ్ పేరెంట్స్‌కు పాఠశాల యాజమాన్యం ఆటల పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బచ్‌పన్ స్కూల్ అడ్మిన్ బృందం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలి

చంపాపేట ప్రైమరీ స్కూల్‌లో తనిఖీ చేస్తున్న ఏఎంఓ జయచంద్రారెడ్డి

చంపాపేట, అక్టోబర్ 21: విద్యార్థుల భవిష్యత్తును బంగారుమయంగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని విద్యా అకాడమిక్ మానిటరింగ్ అధికారి జయచంద్రారెడ్డి తెలిపారు. చంపాపేటలోని మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు సోమవారం నుంచి ఎస్ఏ-1 పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆ పాఠశాలను ఏఎంఓ జయచంద్రారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్పొరేట్ పాఠశాలల్లో చదివే విదార్థులకు దీటుగా ప్రభుత్వ విద్యార్థులను తీర్చిదిద్దే విధంగా ఉపాధ్యాయుల విద్యాబోధనలు ఉండాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంచిరెడ్డి అనంతరెడ్డిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్రాంరెడ్డి, రజిత, జి.అనిత, పురేందర్‌రెడ్డి, బి.రజిత, జ్యోతి, వినయ్‌కుమార్, కావ్య పాల్గొన్నారు.

సంపూర్ణంగా రైతు రుణమాఫీ చేయాలి

రైతులకు సంపూర్ణంగా రైతు రుణమాఫీ చేయాలని కోరుతున్న సీపీఐ పార్టీ నాయకులు

ఆర్కేపురం, అక్టోబర్ 21: రైతులకు సంపూర్ణంగా రైతు రుణమాఫీ చేసి రైతు భరోసా ఇవ్వాలని సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రచారి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కొంత మాధవరెడ్డి తెలిపారు. సోమవారం బాలాపూర్ మండలం లెనిన్ నగర్‌లో సీపీఐ పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందంగారి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతు సంఘం మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశం పిచ్చిరాజు అధ్యక్షతన లెనిన్‌నగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల వాగ్దానంలో భాగంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం 11నెలలు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు సంపూర్ణంగా రుణమాఫీ చేయలేదన్నారు. ఎలాంటి షరతులు లేకుండా ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా ఎకరాకు రూ.7500 పంటకు వేస్తామన్న హామీని అమలు చేయాలని కోరారు. రైతుల సమస్యలపై నిరంతరం రైతు సంఘం ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తుందన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

అజంపురాలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బలాల తదితరులు

సైదాబాద్, అక్టోబర్ 21: అజంపురా డివిజన్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను సోమవారం మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ రోడ్డు పనుల్లో నాణ్యతాప్రమాణాలను పాటించాలని, వేగవంతంగా పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. అపరిష్కృత సమస్యలను పరిష్కరించటానికి అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, వాటికి అనుగుణంగా నిధులను మంజూరు చేస్తానని స్థానికులకు చెప్పారు. ఆర్వోబీ, క్లాక్ టవర్, సీసీ రోడ్లు నిర్మాణ పనులను తనిఖీ చేసి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంజపురా డివిజన్ కార్పొరేటర్ అబ్రార్, జీహెచ్‌ఎంసీ అధికారులు, మజ్లీస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలులేని నియోజకవర్గంగా తీర్చిదిద్దటమే లక్ష్యం

మలక్‌పేట, అక్టోబర్ 21: సమస్యలులేని నియోజకవర్గంగా మలక్‌పేటను తీర్చిదిద్దటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల తెలిపారు. సోమవారం పాత మలక్‌పేట డివిజన్‌లోని వాహెద్‌నగర్, తీగలగూడ, అఫ్జల్‌నగర్‌లో వివిధ శాఖల అధికారులు, డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు షఫీతో కలిసి ఇంటింటి పాదయాత్ర నిర్వహించారు. కాలనీవాసులను అడిగి సమస్యలను తెలుసుకున్న ఆయన, వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాటర్‌వర్క్స్ డీజీఎం హష్మత్ అలీ, ఇంజినీరింగ్, పారిశుధ్య విభాగం, విద్యుత్‌శాఖ అధికారులు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

అధికార దాహంతో అసత్యపు వాగ్దానాలు

సభ్యత్వ నమోదులో పాల్గొన్న బీజేపీ భాగ్యనగర జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు మడిగల లక్ష్మారెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్పల్లి అంజయ్య యాదవ్, జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సందడి సురేందర్‌రెడ్డి

మలక్‌పేట, అక్టోబర్ 21: అధికార దాహంతో అసత్యపు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేసిందని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్పల్లి అంజయ్య యాదవ్ ఆరోపించారు. సోమవారం పాత మలక్‌పేట డివిజన్‌లోని మలక్‌పేట గంజ్‌లో బీజేపీ భాగ్యనగర జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు మడిగల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సందడి సురేందర్‌రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఇన్‌చార్జి బొగ్గుల మాధవరెడ్డి, మూసారాంబాగ్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మీమధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వంజరి వినోద్, సీనియర్ నాయకులు రాం కోటేశ్వర్‌రావు, లింగాల హరిగౌడ్, రమేశ్‌రెడ్డి, మంజులారెడ్డి, వివిధ మోర్చాల అధ్యక్షులు పాల్గొన్నారు.

డాక్టర్ రాకేశ్ భవానికి ఘన సన్మానం

హయత్‌నగర్, అక్టోబర్ 21: 2024 తెలంగాణ ప్రభుత్వం 'రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపక పురస్కారం'ను పొందిన కవి, రచయిత, గాయకుడు, తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్, రంగారెడ్డి జిల్లా జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి డాక్టర్ చింతల రాకేశ్ భవానిని హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కళాశాలలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జ్యోత్స్నప్రభ మాట్లాడుతూ.. డాక్టర్ రాకేశ్ భవాని సాహిత్య, సామాజిక సేవా రంగాల్లో విశేషమైన కృషిచేస్తూ రాణిస్తున్నారని కొనియాడారు. అనంతరం గౌరవ అతిథి కడెం సోమన్న మాట్లాడుతూ.. కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించారని తెలిపారు. తదనంతరం స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. రాష్ట్ర స్థాయిలో కళాశాలకు ఉత్తమ అధ్యాపక పురస్కారం రావడం కళాశాలకు గర్వకారణం అన్నారు. డాక్టర్ చింతల రాకేశ్ భవాని మాట్లాడుతూ.. ఈ పురస్కారం తన బాధ్యతను మరింతగా పెంచిందన్నారు. కళాశాల తనకు అనేక అవకాశాలను కల్పించిందని, తప్పకుండా కళాశాలకు ఎళ్లవేళలా సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.

లక్ష్యం దిశగా అడుగులు వేయాలి

మాట్లాడుతున్న సీఎంఏ, సీఎస్ మాజీ డిప్యూటీ డైరెక్టర్ పోస్టల్ అకౌంట్స్ జీవీఎస్ సుబ్రహ్మణ్యం. చిత్రంలో ఉస్మానియా యూనివర్సిటీ అకాడమిక్ ఆడిట్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనాథ్‌రెడ్డి, అవంతి విద్యాసంస్థల చైర్మన్ ఎం.శ్రీనివాస్‌రావు

మలక్‌పేట, అక్టోబర్ 21: విద్యార్థులు భవిష్యత్తు ఉన్న కోర్సులు ఎంచుకొని లక్ష్యం దిశగా అడుగులు వేయాలని సీఎంఏ, సీఎస్ మాజీ డిప్యూటీ డైరెక్టర్ పోస్టల్ అకౌంట్స్ జీవీఎస్ సుబ్రహ్మణ్యం, ఉస్మానియా యూనివర్సిటీ అకాడమిక్ ఆడిట్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనాథ్‌రెడ్డి సూచించారు. సోమవారం దిల్‌సుఖ్‌నగర్‌లోని అవంతి పీజీ(ఎంబీఏ, ఎంసీఏ) కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన ఓరియెంటేషన్ 'విద్యారంభ' కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని.. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. ఉపాధి అవకాశాలు ఎక్కువగా లభించే కోర్సులను ఎంచుకుంటే దేశ, విదేశాల్లో ఉపాధి అవకాశాలు అనేకం లభిస్తాయని సూచించారు. అనంతరం అవంతి విద్యాసంస్థల చైర్మన్ ఎం.శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.. ప్రపంచంతో పోటీ పడాలంటే నైపుణ్యాన్ని పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అవంతి విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ ఐ.శ్రావణ్, హెచ్ఆర్ డైరెక్టర్ జయప్రద, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు, బ్రహ్మచారి శ్యాం గురూజి, ఏఓ, ఇన్‌చార్జి మోహన్ రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఖిల్లా మైసమ్మ ఆలయ నూతన చైర్మన్‌గా కుంచారపు సురేశ్



నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఆలయ ఈవో మురళీకృష్ణ

ఆర్కేపురం, అక్టోబర్ 21: ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్ ఖిల్లా మైసమ్మ దేవాలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం సోమవారం అట్టహాసంగా జరిగింది. చైర్మన్‌గా కుంచారపు సురేంద్ర కుమార్, ధర్మకర్తలుగా వెంటచార్యులు, కేతావత్‌రాజు నాయక్, ఏల్లి కంటి శ్రీశైలం, చిలుకూరి లక్ష్మి, అమృత, పగడాల శ్రీశైలం, సందీప్‌తో ఆలయ ఈవో మురళీకృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా, టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలయ ప్రతిష్ఠను, మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ పాలక వర్గ సభ్యులందరూ సమష్టిగా నిర్ణయాలు తీసుకొని ఆలయ అభివృద్ధికి కృషిచేసి రాబోయే రోజుల్లో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పున్న గణేశ్, బండి మధుసూదన్ రావు, బేర బాలకిషన్, తలాటి రమేశ్, పగిళ్ల భూపాల్‌రెడ్డి, నల్లంకి ధన్‌రాజ్‌గౌడ్, గట్ల రవీంద్ర, ఎస్‌కే మహ్మద్, ముప్పిడి లింగస్వామిగౌడ్, మారం సుజాతారెడ్డి, జ్ఞానేశ్వర్‌యాదవ్, యాదవరెడ్డి, తాడేపల్లి వెంకటేశంగుప్తా, సూరి, చందు, పెద్దవూర సైదులు, కల్యాణ్ యాదవ్, నభి, శ్రీనివాస్‌గుప్తా, పగడాల ఎల్లన్న, కవిత, అరుణ, లావణ్య, లక్ష్మి తదితరులు ఉన్నారు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా రహదారి నిర్మాణం



సామనగర్ కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్లు లచ్చిరెడ్డి, నవజీవన్‌రెడ్డి

వనస్థలిపురం, అక్టోబర్ 21: ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా రహదారి నిర్మాణం పూర్తి చేయాలని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. సోమవారం హయత్‌నగర్ కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డితో కలిసి సామనగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామనగర్ నుంచి హయత్‌నగర్‌కు వెళ్లే రహదారి మంజూరయ్యిందన్నారు. ఆయా పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. లెవెల్ పరిమాణాలు చూసుకుని ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా నిర్మాణం చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో కాలని అధ్యక్షుడు సామ బల్వంతరెడ్డి, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

త్వరగా సమస్యలు పరిష్కారం

హయత్‌నగర్, అక్టోబర్ 21: డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషిచేస్తానని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని రామకృష్ణానగర్‌లో కాలనీవాసులతో కలిసి స్థానిక సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలో పూర్తి స్థాయిలో సీసీ రోడ్లు సదుపాయం లేకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. పలు వీధుల్లో విద్యుత్ సమస్య కూడా ఉందని, సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషిచేస్తానని హామీనిచ్చారు. ఆయన వెంట కాలనీవాసులు పుల్సాని జీవన్‌రెడ్డి, వెంకటేశ్ గౌడ్, వెంకటేశ్, శ్రీనివాస్, యాదగిరి, కాశీపతి తదితరులు ఉన్నారు.

సాగర్ రోడ్‌లో డివైడర్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సుజాత తదితరులు

ప్రమాదాల నివారణకు అధునాతన డివైడర్

వనస్థలిపురం, అక్టోబర్ 21: సాగర్ రోడ్‌లో ప్రమాదాల నివారణకు అధునాతన డివైడర్ వ్యవస్థను నిర్మిస్తున్నామని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. సోమవారం డివైడర్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సిగ్నల్ ఉన్న చోటే యూటర్న్ తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అతివేగాన్ని నియంత్రించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు వాహనదారులు సహకరించాలన్నారు. డివైడర్లపై జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారుల చిత్రాలను వేసి క్రీడా స్ఫూర్తిని పోత్సహిస్తున్నాట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, పలు కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.